417) బౌళి

ప॥ జగన్మోహనాకార చతురుడవు పురుషోత్తముడవు। వెగటునాసోదంబు ఇది నీవెలితో నావెలితో॥

చ॥ యెన్నిమారులు సేవించిన గన్నులూ దనియవు। విన్ననీకథామృతమున వీనులు దనియవు।
సన్నిధిని మిమ్ము నుతియించి సరుస జిహ్వాయు దనియదు। విన్న కన్నది గాదు ఇది నావెలితో నీ వెలితో॥

చ॥ కడగి నీప్రసాదమే కొని కాయమా దనియదు। బడి బ్రదక్షిణములుసేసి పాదములు నివి దనియవు।
నుడివి సాష్టాంగములు చేసి నుదురునూ దనియదు।వెడగుదన మిది గలిగె నిది నావెలితో నీ వెలితో॥

చ॥ చెలగి నిను నే బూజించి చేతులూ దనియవు। చెలువు సింగారంబు దలచి చిత్తమా దనియదు।
అలరి శ్రీవేంకటగిరీశ్వర ఆత్మ నను మోహింపజేసితి।వెలయ నిన్నియు దేరె మును నావెలితో నీ వెలితో॥